



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 3 మే 2025    పేజీలు 8


### బందర్ రోడ్డులో పోలీసుల

# వింత చలాన్లు


- షాపింగ్ కాంప్లెక్స్‌లు, టిఫిన్ సెంటర్ల ముందు వాహనాలు నిలిపితే నో చలాన్
- ఇతర ప్రదేశాల్లో పార్కింగ్ నిలిపితే మాత్రం ఫైన్ల బాదుడే
- సత్య సాయి టిఫిన్ కేంద్రంగా అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు




వివరాలు 2లో

### క్షిపణి ప్రయోగ పరీక్షా శ్రేణికి వర్చువల్‌గా శంకుస్థాపన ప్రధాని

2




### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో
## గ్రామాల్లో సీసీ రోడ్లు
ఎంపీ బాలశౌరి 2



### ప్రధానికి ఘనంగా వీడ్కోలు
## పలికిన సీఎం చంద్రబాబు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభించి తిరుగు ప్రయాణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. అమరావతిలో రాజధాని మిగతా 2లో...

## శభాష్
### టీమ్ ఎన్‌టీఆర్



- సమిష్టి కృషితో అమరావతి పునఃప్రారంభం కార్యక్రమం విజయవంతం 6
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

(మొదటిపేజీ తరువాయి)



క్షిపణి ప్రయోగ పరీక్షా శ్రేణికి అమరావతి నుండి వర్చువల్‌గా శంకుస్థాపన ప్రధానమంత్రి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల్లో భాగంగా గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృష్ణాజిల్లాలోని నాగాయలంక మండలం గుల్లలమోదలో క్షిపణి ప్రయోగ పరీక్షా శ్రేణి నిర్మాణానికి అమరావతి నుండి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గుల్లల మోదలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ అధికారి సమీర్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, మెప్మా పీడీ సాయిబాబా, తహసిల్దార్ హరినాథ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామాల్లో సీసీ రోడ్లు : ఎంపీ బాలశౌరి



**పామర్రు మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్న కారణంగా పనిచేస్తుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టగలుగుతున్నామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల సౌరి పేర్కొన్నారు. మండల కేంద్రమైన పామర్రులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, స్థానిక శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలు అధికారంలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. రానున్న కాలంలో ప్రతి గ్రామంలోనూ అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా మార్చే ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, ఇందుకు సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా బాలశౌరి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక గుడివాడ రోడ్ లో సాయినగర్ లోను, అగ్నిమాపక కేంద్రంకు వెళ్లే రోడ్డును ప్రారంభించారు. సుమారు19.30 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లుగా అభివృద్ధి పరిచారు. ఈ రోడ్లను ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కుమార్ రాజాలు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇఇ పి.సురేష్, ఎఇ కె. రామారావు, ఎండిఓ కె.జ్యోతి, కృష్ణా డెల్టాప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జి తాడిశెట్టి నరేష్, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఆ పార్టీ నాయకులు జన్ను శోభన్ బాబు, వీరంకి వెంకటేశ్వరరావు, పరసా సుబ్రహ్మణ్యం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుంపా గంగాధర్, ఆ పార్టీ నాయకులు కూనపరెడ్డి సుబ్బారావు, కటకం మురళి లతో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బందర్ రోడ్డులో పోలీసుల వింత చలాన్లు

**షాపింగ్ కాంప్లెక్స్‌లు, టిఫిన్ సెంటర్ల ముందు వాహనాలు నిలిపితే నో చలాన్**

**ఇతర ప్రదేశాల్లో పార్కింగ్ నిలిపితే మాత్రం ఫైన్ల బాదుడే**

**సత్య సాయి టిఫిన్ కేంద్రంగా అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత**


**పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**

**విజయవాడ క్రైం, మే 2, మేజర్ న్యూస్ :** బందర్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం. కంట్రోల్ రూం నుంచి బెంజిసర్కిల్ వరకు వాహనాల రాకపోకలతో విద్యార్థుల సినిమా ముచ్చట్లతో మహిళల షాపింగ్‌ల సందడితో నిత్యం సందడిగా ఉండే ప్రాంతం. పోలీసులు కూడా ఏ ప్రాంతంలో వాహనాల తనిఖీలు పెడతారో కూడా చెప్పలేని పరిస్థితి. అయితే తాజాగా బందర్ రోడ్డుపై పోలీసుల తనిఖీలు కొంతమందికే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా వివిఐపిలు అత్యధికంగా బందర్ రోడ్డువైపే ప్రయాణిస్తుండడంతో కేవలం ఆసమయంలో మాత్రమే వాహనాలను ఖాళీ చేస్తుండడంతో బందర్ రోడ్డులో ఎక్కడ చూసినా అడ్డగోలుగా నిలిపిన వాహనాలే దర్శనమిస్తున్నాయి.

**సత్యసాయి హోటల్ వద్ద అడ్డగోలుగా వాహనాలు నిలిపివేత**

**బస్సులు నిలిపివేతకు లేని మార్గం..ప్రయాణికుల ఇక్కట్లు**

సత్య సాయి టిఫిన్ హోటల్ వద్ద అడ్డగోలుగా వాహనాలు నిలిపివేస్తూ అటు వాహనదారులకు బస్టాప్ లో ప్రయాణికులకు చుక్కలు చూపెడుడుతన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇక్కడ బస్టాప్ నుంచి బెంజిసర్కిల్ వైపు వెళ్ళే ప్రతి బస్సు ఇక్కడ ఆగి ప్రయాణికులను ఎక్కించుకొని వెల్తుంది. కాని సత్య సాయి టిపిన్ సెంటర్ లోకి వెళ్ళే వారు బందర్ రోడ్డు లో తమ కార్లను, బైక్ లను నిలిపివేసి మరీ వెల్తుండడంతో బస్సులు రోడ్లపైనే ఆపాల్సిన పరిస్థితి. మరోవైపు నిత్యం ఇక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్న పోలీసులు మాత్రం కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా పక్కనే బీసెంట్ రోడ్డు ద్వారం వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తున్న ఈ సత్య సాయి హోటల్ ముందు వాహనాల జోలికి మాత్రం రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా ఎక్కడైనా వాహనాలు నిలిపితే






పోలీసులు తమ ఫోన్లలో ఫోటోలు తీసి మరీ చలాన్లు వాహనదారులకు ఇంటికి కాని నేరుగా ఫోన్ల కే పంపే పరిస్థితి. కాని సత్య సాయి హోటల్ ముందు వాహనాలను నిలిపినా నో ఫైన్ అనేలా చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చూడాలి ఇప్పటికైనా బందర్ రోడ్డులో నిత్యం వాహనాల చెకింగ్ తో నిలిచే పోలీసులు సత్య సాయి హోటల్ ముందు అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్న వాహనాలవైపు కన్నెత్తి చూడాలని కోరుకుంటున్నారు అటు వాహనదారులు ఇటు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు.





# ప్రధానికి ఘనంగా వీడ్కోలు పలికిన సీఎం చంద్రబాబు





(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణ పనులు పునః ప్రారంభం కార్యక్రమం ముగించుకుని శుక్రవారం సాయంత్రం భారత ప్రధానమంత్రి అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సాయంత్రం 06:07 గంటలకు చేరుకున్నారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం సాయంత్రం 06:44 గంటలకు భారత ప్రధాని ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పీక్కి నాగేంద్ర, బిజెపి మాజీ విస్తారక్ పొనంగి సంతోష్ పవన్, కొవ్వూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాట్లా వీరాంజనేయులు, బిజెపి సీనియర్ కార్యకర్త పెనుమాక శేషగిరిరావు, పశ్చిమగోదావరి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ఐ శ్రీదేవి, పశ్చిమగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పులపర్తి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీలు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ కిషోర్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపాటి వెంకట సత్యనారాయణ, కోటప్రోలు నాగ వెంకట కృష్ణారావు, నడపన ధన భాస్కరరావు, కట్ట సత్యనారాయణ ప్రధానమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు. భారత ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.



# మినుములు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ప్రభుత్వం వారు మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వైసిపి అభిమాని బడే గౌతమ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గడిచిన సంవత్సరం ఏప్రియల్ మే నెలలో వరి, మినుము పంటకు ధర ఎంత ఉంది,ప్రస్తుతం ధర ఎంత ఉందో రైతులు గమనిస్తూనే ఉన్నారన్నారు. కనీసం పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా రైతులు అష్ట కష్టాలు పడుతున్న పరిస్థితి నెలకొని ఉందన్నారు. మినుములు బస్తా ఒక టికి రూ.7400/- చొప్పున ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టి ప్రతి రైతు వద్ద నుండి కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం ప్రకటించి నేటికీ నెల రోజులు కావస్తున్నా మన అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నా రని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కోసం ఎదురుచూసి చూసి చేసిన అప్పులు కోసం రైతులు తప్పని పరిస్థితులలో దళారీలకు క్వాలిటీ రకం మిను ములను బస్తా రూ 6,500 /-మాత్రమే అమ్ముకుంటూ ఆ డబ్బు కూడా వారి వద్ద నుండి సకాలంలో చేతికి రాక రైతులు పడే బాధలు ఈ ప్రభుత్వానికి అర్థం కావటం లేదని, కావున వెంటనే అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్పందించి మన అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వం తరపున మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి ఏ మండలంలో ఎక్కడెక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయో రైతులకు సవివరంగా తెలియపరచి అపర రైతులకు న్యాయం చేయాలని యువనేత గౌతమ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ తో పాటు వర్రె బసవరావు, అద్దంకి శేషు,రాజనాల తేజ, గల్లా జితేంద్ర తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మరిన్ని అవార్డులు అందుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని పులిగడ్డ గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్‌కు సోషల్ సర్వీ స్ విభాగంలో గౌరవ డాక్టరేట్ వచ్చిన సంద ర్భంగా బీసీ సెల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ చెన్ను రంగారావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దాల వీర స్వామి, ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ కరిముల్లా శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. గత నెలలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల అభినం దనలు తెలిపి దుశ్శాలువా, పూలమా లతో ఘనంగా సత్కరించి భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల వారికి మరి న్ని సేవలు అందించి ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## హార్పిక్ బ్రాండ్ అంబాసిడర్‌గా షారుఖ్ ఖాన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** వంద మిలియన్లకు పైగా కుటుంబాలు విశ్వసి స్తున్న ఇంటి పారిశుధ్యపు సొల్యూషన్లలో అగ్రగామి అయిన భారతదేశపు నెం.1 టాయిలెట్, బాత్రూమ్ క్లీనర్ హార్పిక్, కింగ్ ఆఫ్ బాలీవుడ్ షారుఖ్ ఖా న్‌కు తన బ్రాండ్ అంబాసిడర్‌గా స్వాగతం పలకటం ద్వారా తన చరిత్రలో ఒక మైలురాయిని సగర్వంగా ప్రకటిస్తోంది. అత్యుత్తమ పరిశుభ్రతను అందించే హార్పిక్ యొక్క విశ్వసనీయమైన చరితను షారుఖ్ ఖాన్‌కు ఉన్న అపారమైన ఆకర్షణ, ఒకే విధమైన విలువలు, భారతీయ కుటుంబాల్లో అపారమైన ప్రభా వాన్ని ఈ శక్తివంతమైన భాగస్వామ్యం ఏకం చేస్తుంది. ఈ చారిత్రాత్మక భాగ స్వామ్యం ఆరంభానికి గుర్తుగా హార్పిక్, షారుఖ్ ఖాన్‌తో "హార్పిక్ హై నా" అనే ఒక కొత్త టీవీసీని విడుదల చేయబోతోంది. కేవలం డిటర్జెంట్లకు మెరుగైన ప్రత్యామ్నాయంగా కాక, సంపూర్ణమైన టాయిలెట్ పరిశుభ్రతకు ఒక పరిపూర్ణ మైన పరిష్కారంగా హార్పిక్ స్థానాన్ని ఈ క్యాంపెయిన్ బలంగా చాటుతుంది.

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**పెడన, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆఫీస్ తర్వాత ఏడు నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలు ప్రారంభించాలని షర్మిలరెడ్డి ఆదేశాల మేరకు పెడన పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సొంటి నాగరాజు తెలిపారు. ఈ మేరకు కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఒక మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఉన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిసిసి అధ్యక్షు రాలు ఆదేశాల మేరకు నియోజకవర్గం లో పార్టీ కార్యాలయం ప్రారంభి చామని అన్నారు.



అనంతరం షర్మిల రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాబ్జి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తమలం రూన్సీ, జిల్లా ఓబీసీ చైర్మన్ హమీద్, హ్యూమన్ రైట్స్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది రాజశేఖర్, నియోజకవర్గం మండల అధ్యక్షులు, జిల్లా సెక్రటరీ జనరల్ సెక్రెటరీ, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వైభవముగా శ్రీ రామానుజాచార్య జయంతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోదుమూడి లో రామానుజా చార్య జయంతిని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం స్వామి వారి జయంతిని పురస్కరించుకుని ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాల యంలో వికాస తరంగిణి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఆదిశేషుడు శ్రీమన్నారాయణకు అనేక సేవలు చేస్తూ శ్రీవారికి చెప్పులు గాను గొడుగు గాను తల్పం(పరుపు) గాను ఇలా పలు రూపాలలో సేవకులుగా ఉన్న ఆదిశేషుడు శ్రీమన్నారాయణుడు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం అవతరించిన ప్రతిసారి తన ప్రభువుకు నీడలా ఉంటూ స్వామివారికి సేవలందిస్తూనే ఉన్నాడు త్రేతా యుగంలో శ్రీరామచంద్రునికి తమ్ముడు లక్ష్మణ స్వామిగా ద్వాపర యుగములో శ్రీకృష్ణుడుకు అన్న బలరాముడుగా అవతరించాడు అన్నారు కలియుగంలో పలు మతాల మూఢత్వాన్ని ఖండిస్తూ హిందూ ధర్మం కోసం విశిష్ట ద్వైతవ్య సిద్ధాంతకర్తగా భగవంతు రామానుజుడు ఆదిశేషులు ఈ భూమిపై ఆవతరించారు అన్నారు120 సంవత్సరాలు సంపూర్ణ జీవితాన్ని గడిపిన విశిష్ట ద్వైతవ్య సిద్ధాంతకర్త వారి దివ్య సందేశాలు శాశ్వతంగా అవిచిన్నం గా విరాజిల్లుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా మూడువేల మంది భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వాహకులు స్వయంగా పర్యవేక్షించారు

### క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో..

# 50 వేసవి శిక్షణ శిబిరాలు




**గన్నవరం, మే 02, మేజర్ న్యూస్ :** వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఆంధ్రప్ర దేశ్ క్రీడా ప్రాధికార సంస్థ తరపున కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 50 వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈడుపుగల్లు గ్రామంలో నిర్వహించేటువంటి స్విమ్మింగ్ అథ్లెటిక్స్ బాల్ బ్యాట్మెంటన్ వాలీబాల్, ఫిట్నెస్ లలో శిక్షణ ఇచ్చుటకు వ్యాయామ ఉపాధ్యాయులు కోచులు సీనియర్ క్రీడాకారులు తమ వంతు సహాయ సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చి భావితరానికి క్రీడలపై ఆసక్తిని పెంచే విధంగా కృషి చేస్తున్నారు. ఇటువంటి ఈ అవకాశాన్ని మన చుట్టూ ప్రక్కల గ్రామాల వారు, మన మండలం వారు చక్కగా వినియోగించుకొని పిల్లలకి క్రీడలపై ఆసక్తిని పెంపొందించే విధంగా శిక్షకులు తమ వంతు సహాయాన్ని అందిస్తారు. అంతేకాకుండా శిక్షణా శిబిరం ఈ నెల 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ముగింపు సందర్భముగా క్యాంపులో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరాలని సాధ్యమైనంత వినియోగించగలరని జిల్లా క్రీడా ప్రాధికార అధికారి కే. ఝాన్సీ లక్ష్మీ తెలియజేస్తున్నారు.

## యవ్వనంగా, మెరిసే చర్మం కోసం ఐదు సూపర్ ఫుడ్స్



**విజయవాడ మేజర్ న్యూస్ :** చర్మ నిపుణులు, కాస్మోటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్, ఆహారం మన బాహ్య రూపంలో కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతారు, చర్మ సమస్యలకు, ముఖ్యంగా ముడతలు, సన్నని గీతలకు చికిత్స చేయడానికి, రోజు వారీ భోజనంలో బాదం, పెరుగు వంటి పోషకమైన ఆహారాలు, ఇతర ఆరోగ్యక రమైన ఎంపికలను చేర్చుకోవాలని ఆమె సిఫార్సు చేస్తున్నారు. యవ్వనంగా మెరిసే చర్మం కోసం బాదం, సాల్మన్, చిలగడ దుంప, సిట్రస్ పండ్లు, పెరుగును ఆహారంలో చేర్చుకోవాలి. ఈ ఐదు యాంటీ-ఏజింగ్ సూపర్‌ఫుడ్‌లను తీసుకోవడం ద్వారా యవ్వనంతో మెరిసే చర్మాన్ని పొందవచ్చు.

# నందిగామలో వివాహితపై కత్తితో దాడి

### చికిత్స పొందుతూ మృతి చెందిన దుర్గ ప్రవంతి





**నందిగామ, మే 2, మేజర్ న్యూస్:** వివాహిత మల్లెల దుర్గాప్రవంతి (38) పై వ్యక్తి కత్తితో విచక్షణరహి తంగా దాడి చేసి హతమార్చాడు. స్థానిక రైతుపేట ఎన్ఎస్పీ కాల్వ కట్ట వద్ద ఆమె అద్దెకు ఉంటోంది. పోలీసులు, స్థానికులు దుర్గా తెలిపిన వివరాల ప్రకారం కుమారుడు ఆసిస్ తో కలిసి ఆమె కోదాడ వెళ్లి గురువారం రాత్రి వచ్చింది. తల్లిని ఇంటి వద్ద దింపేసి ఆసిస్ బయటికి వెళ్లాడు. అదే సమయంలో ఆమెకు తెలిసిన స్థానిక బీసీకాలనీకి చెందిన అచ్చి పెద్దబాబు వచ్చి ఆమెతో వాగ్వాదానికి దిగాడు. దీంతో ఆమె వెంటనే కుమారుడికి ఫోన్ చేసి పెద్దబాబు అంకుల్ వచ్చి గొడవ చేస్తున్నాడని, అత్యవసరంగా రావాలని కోరింది. ఇంతలో ఆమెను ఇంట్లో నుంచి బయటికి తీసుకొచ్చి పెద్దబాబు కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. కుమారుడు వచ్చి దగ్గరికి వెళ్లేం దుకు ప్రయత్నించగా కత్తి చూపించి బెదిరించి నిందితుడు పరారయ్యాడు. అనంతరం తీవ్రగాయాలైన దుర్గాప్రవంతిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రవంతి చేర్పించారు. ఆమె శరీరంపై 20 చోట్ల కత్తి పోటు గాయాలున్నాయని వైద్యులు తెలి పారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలిం చారు. అక్కడ ఓ ప్రైవేటు ఆస్పత్రి సమీ పంలో మృతి చెందినట్లు ఎస్సై అభిమన్యు తెలిపారు. ఎస్సై సంఘటనా స్థలాన్ని పరిశీ లించి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు కార ణాలు ఇంకా తెలియరాలేదు. సంఘటనా స్థలంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీస్తు న్నామని పోలీసులు తెలిపారు.



## మన రాజధాని అమరావతి పునః ప్రారంభానికి భారీగా తరలివెళదాం

### జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్ర చరిత్రకు ఒక మేలిమి మలుపు కానున్న నేపథ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగే రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి అమరావతికి బయలుదేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించి భారీగా తరలి వెళ్లామని నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అమరావతి బయలుదేరే బస్సులకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ఒక మైలురాయిలా నిలిచిపోయేలా వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపుదిద్దుతున్నారని ఆ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి దేశ ప్రధాని రావడం వల్ల ఆంధ్రప్రదేశ్ వైపు అన్ని రాష్ట్రాలు చూస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి నాయకులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అమరావతి బస్సులను ప్రారంభించిన విప్ సౌమ్య



**నందిగామ, మే 2, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి నందిగామ నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా ప్రజలు కదిలారు. నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రతో బంగార్రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి, కూటమి నేతలతో బస్సులను ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పునః ప్రారంభానికి కోదూరు నుండి తరలివెళ్తున్న జనసైనికులు

# మోడీ సభకు భారీగా జన సమీకరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి వెలగపూడి విచ్చేస్తున్న భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ సభకు అవనిగడ్డ నుంచి భారీగా జనసమీకరణ చేసారు. శుక్రవారం అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాల నుంచి వచ్చిన బస్సులను స్థానిక రాజీవ్ గధీ సెంటర్ నుండి నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకటగిరిలు తమ పార్టీల జెండాలు ఊపి బస్సుల ర్యాలీ ప్రారంభించారు. బస్సుల్లో తరలివెళుతున్న వారికి భోజనాలు, వాటర్ బాటిళ్లు, అల్పాహారం ప్యాకేట్లు అందచేశారు. కార్యక్రమంలో శీలం అశ్విన్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ నియోజ కవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడు కొండలు, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, విశ్వనాధుని మురళీ మోహన్, సిద్ధినేని అశోక్ నాయుడు, హరిబాబు, ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), ముద్దినేని చంద్రరావు, భోగిరెడ్డి బుజ్జిబాబు, మేడికొండ విజయ్, కర్రా సుధాకర్, షేక్ మొగల్ మురాద్ బేగ్, కోట రాంబాబు, మండలి సుధీర్, బచ్చు వెంకట నారాయణ, కొల్లూరి వాసు, కంచర్ల ఆనంద్, బచ్చు నాగమల్లేశ్వరరావు, కాగిత రామారావు, గరికపాటి శ్రీను, మెగావత్ గోపి, వహీదుల్లా, పెద్ద సంఖ్యలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరులో అమరావతికి తరలివెళ్ళిన 2 వేలమంది

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** నవ్యాంధ్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రా రంభోత్సవ చారిత్రక ఘట్టాన్ని వీక్షించడానికి గుడ్లవల్లేరు మండలం నుండి కూటమి పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. అమ రావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభ సంద ర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ బహిరం గసభకు వేలాదిగా తరలిరావాలన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాముల పిలుపు మేరకు గుడ్లవల్లేరు మండలంలో ఎంపిడిఓ టి. విజయసారధి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొట్లూరి రవి, టిడిపి ప్రముఖులు అడుసుమిల్లి రామ్మోహనరావు, జంగం మోహనరావు, పోల వరపు వెంకట్రావు, యెనిగళ్ళ నాగేశ్వర రావు, కాగిత నరేంద్ర, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి దిలీప్, జనసేన నేత చిలంకుర్తి లు గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఊపగా 30 బస్సుల్లో 2 వేల మంది పురుషులు, మహిళా కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ఉదయం 9 గంటల కే తరలివెళ్ళారు. 2 వేల మందిలో 14 వందల మందికి పైగా మహిళలే ఉండడం విశేషం. కార్యక్రమంలో ఈడే మోహన్, తోట మల్లి, బొర్రా నాగేశ్వరరావు, పల్లెం నరసింహారావు, సూరపనేని పరంధామయ్య, మురాల నరేష్, వల్లభనేని రంగబాబు, సాయి, రావాడ గోపాల్, గరికపాటి రాంబాబు, తోట చిన్నారి, పేర్ని జగన్, గరికపాటి వెంకటేశ్వరరావు, గుమ్మడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**అధికారుల పకడ్బందీ ప్రణాలికతో..**

మండలంలోని మండల పరిషత్తు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ, ఉపాధి హామీ, డిఆర్డీఏ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది పకడ్బందీ ప్రణాళికతో జన సమీకరణ, 30 బస్సుల ఏర్పాటు, స్నాక్స్, భోజన, మంచినీటి వసతుల ఏర్పాట్లు చేసారు. మండల పరిషత్తు అభివృద్ధి అధికారి



టి. విజయసారధి నేతృత్వంలో, తహశీల్దార్ బి.లోకరాజు, ఏఓ ఇమ్రాన్, గుడ్లవల్లేరు కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు,ఎపిఎమ్ పాండురంగప్రసాద్, ఏపిఓ స్ఫూర్తిల సారధ్యంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విఆర్వోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బుక్ కీపర్లు కలసి ఫుడ్ ఇన్చార్జులు, రూట్ ఆఫీసర్లుగా తదితర విభాగాలను పర్యవేక్షిస్తూ సకల ఏర్పాట్లు సమిష్టిగా నిర్వహించి 2 వేల మందిని అమరావతికి తరలివెళ్ళేలా చేసారు. అలాగే గుడ్లవల్లేరు పి హెచ్ సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రథమ చికిత్స కిట్లతో బస్సుల్లో తరలివెళ్ళారు. కార్యక్రమంలో విఆర్వోలు భాస్కర్, మల్లికార్జున్, రవిశరత్, వెంకన్న, నాగరాజు, ఎఫ్ఏ జన్ను వెంకటాద్రి, కార్యదర్శులు సుధారాణి, రాజేష్, విజయ్, వెంకన్న, భాగ్యరాజ్, ఈశ్వరి, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధాని అమరావతికి భారీగా తరలి వెళ్ళిన ప్రజలు







**పామర్రు మే 2 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునః నిర్మాణ పనులు ప్రారంభించేందుకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు పామర్రు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పరిధిలోగల నాయకులు, కార్యకర్తలు జన సమీకరణ చేసి ప్రధానమంత్రి మహా సభకు తరలించేందుకు సన్నాహాలు చేశారు. అయితే పలు గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో వాహనాలు లేక నిరుత్సాహానికి గురయ్యారు. ముందుగా పార్టీ నాయకులు బస్సులు గ్రామాలకు పంపిస్తున్నామని జన సమీకరణ చేసి ప్రజలను అమరావతి తరలించాలని సూచనలు చేశారు. అయితే బస్సులు తక్కువ సంఖ్యలో రావడంతో ఆయా గ్రామాల్లో అమరావతి వెళ్లేందుకు సిద్ధమైన ప్రజలు నిరుత్సాహానికి గురయ్యారు. నియోజకవర్గం నుండి దాదాపు పదివేల మంది మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. వీరితోపాటు జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా తరలి వెళ్లారు. పామర్రు మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పెదపారుపూడి మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, పమిడిముక్కల మండలంలో మండలం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, జక్కా శ్రీనివాసరావులు, మొవ్వ మండల పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు ల నేతృత్వంలో వాహనాలు భారీ సంఖ్యలో తరలి వెళ్లాయి. ముందుగా పామర్రు లో జన సమీకరణ కోసం ప్రత్యేకంగా నియమితులైన పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగ జగదీశ్వరరావు జెండా ఊపి బస్సులను పంపించారు. కాగా ఈ వాహనాల్లో వెళ్లే వారందరికీ ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయడంతో పాటు బస్సులలో భోజనం, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ లను సమకూర్చారు. అంతేకాక ప్రతి బస్సులోను ప్రథమ చికిత్సకు సంబంధించిన కిట్టుతో ఒక ఏఎన్ఎం ఉండేలా ఏర్పాటు చేశారు. సాయంత్రం సభ ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో కూడా వీరందరికీ భోజనాలు ఏర్పాటు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# ఏపీ చరిత్రలో మరో మహోన్నత ఘట్టం నేడు ఆవిష్కృతం




**రాజధానిని పునఃప్రారంభించనున్న ప్రధాని మోడి**

**ఈ మహత్కార్యంలో రాష్ట్ర ప్రజలంతా పాలుపంచుకోవడం హర్షణీయం**

**తూర్పు నియోజకవర్గం బీసీఎల్ అధ్యక్షుడు కొక్కిర తిరుపతయ్య**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ఏపీ చరిత్రలో మరో మహోన్నత ఘట్టం నేడు ఆవిష్కృతం కానుందని, ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవ కార్యక్రమం జరగడం, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు తరలిరావడం హర్షణీయమని తూర్పు నియోజకవర్గం బీసీఎల్ అధ్యక్షుడు కొక్కిర తిరుపతయ్య అన్నారు. శుక్రవారం 18వ డివిజన్ నుంచి విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆదేశాల ప్రకారం ఆర్యవైశ్య చైర్మన్ దూండి రాకేష్ సహకారంతో కొక్కిర తిరుపతయ్య అమరావతి పునర్ ప్రారంభోత్సవానికి వెళ్ళేందుకు బస్సు, కార్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి మన రాష్ట్ర రాజధాని అని సగర్వంగా చాటి చెప్పాలా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్మించనున్నారని, అటువంటి మహత్కార్యంలో పాలుపంచుకోవడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం నుంచి, మరి ముఖ్యంగా 18వ డివిజన్ నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి వెంకటేశ్వర్లు బ్రదర్స్, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ నాగూర్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పులిపాటి రాజకుమార్, శాంతిబాబు, మాదాల జయరాములు, మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య, గోగుల బ్రదర్స్ గోపి, కాసుల శ్రీనివాసులు, అంబటి పూడి దుర్గమ్మ, మహాలక్ష్మి, నాగం కుమారి, బత్తుల రత్నం, గంద్ర రాజు, బలగాని నరసింహారావు, మరియమ్మ, బాబు నీలకంఠం, కాళీ, ఈధరల కాశి,బాబు నాగం ఎరుకలయ్య, పునుగోటి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పునః నిర్మాణ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన ప్రజలు

## అన్నీ తానై ప్రజలకు సకల సౌకర్యాలు సమకూర్చిన కోగంటి

**కంచికచర్ల మే 2 మేజర్ న్యూస్ :** అమరావతి ప్రజా రాజధాని పునః నిర్మాణ ప్రారంభ కంచికచర్ల చుట్టుపక్కల ప్రాంతాల నుండి శుక్రవారం భారీగా ప్రజలు తరలి వెళ్లారు. ప్రజలకు సకల సౌకర్యాలు సమకూర్చి బస్సులను ఏర్పాటు చేసి ఏ ఇబ్బందులు తెలపకుండా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం భావి తరాల పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ రాజధాని నిర్మాణం జరుగుతోందనీ, కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా రాజధాని పునః నిర్మాణ కార్యక్రమం అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మండల కేంద్రమైన కంచికచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద అమరావతి వెళ్లే బస్సులను ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారు రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి పునఃనిర్మాణంతో రాజధాని జీవం పోసు కుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది ప్రజలు తరలి వస్తున్నారని తెలిపారు. నందిగామ నియోజకవర్గం నుంచి 15 వేల మంది బయలు దేరినట్లు కోగంటి బాబు తెలిపారు. కీసర గ్రామం నుండి పరిటాల రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులలో బయలుదేరి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు.



కంచికచర్ల లో వెలుగు ఏపియం అధ్వర్యంలో డ్వాక్రా సంఘ సభ్యులు, బుక్ కీపర్ లు,సిసిలు, సచివాలయం సిబ్బంది తదితరులు తరలి వెళ్లారు. ప్రధాని మోదీ అమరావతి పర్యటనలో పాల్గొనేందుకు నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం నుండి తెలుగుదేశం పార్టీ, కూటమి శ్రేణులుప్రజలు భారీగా తరలి వెళ్లారు. స్థానిక ప్రధాన రహదారిపై సుమారు కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. అమరావతి పునః నిర్మాణ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వాహనాలు రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజు తన సిబ్బంది సహాయంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.




## మండలం అమరావతికి నుంచి భారీగా తరలి వెళ్లిన ప్రజలు

**నందిగామ, మే 2, మేజర్ న్యూస్:** అమరావతి ప్రజా రాజధాని పునః ప్రారంభోత్సవానికి గౌరవ నందిగామ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో భారీగా నందిగామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. అమరావతి రాజధానికి వెళ్లే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, దగ్గరుండి భోజన సదుపాయాలు, మంచినీటి బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్స్, ప్రతి బస్సులో ఉండే విధంగా ఏర్పాటులో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణం సందర్భంగా బాణాసంచా కాల్చిన టీడీపీ నేతలు



**పెడన, మేజర్ న్యూస్ :** అమరావతి పునర్నిర్మాణం సందర్భంగా స్థానిక బంటుమిల్లి సెంటర్లో, బస్టాండ్ సెంటర్లో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ, భారీ బాణాసంచా పేల్చే కార్యక్రమాన్ని నిర్వహించామని పట్టణ టిడిపి నాయకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక బంటుమిల్లి రోడ్డు సెంటర్లో మిఠాయిలు పంచుతూ బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి ఫలితమే అమరావతి పునర్నిర్మాణం అని టీడీపీ నాయకులు అన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరునికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుంది అని సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబెట్టడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ వల్లే సాధ్యం అని తెలిపారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి రాష్ట్ర ప్రజల తరపున మరొక్క మారు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాహెబ్ ఖాన్, ఎర్ర రాజా, తమ్మా భీమయ్య, ఖలీల్ బాషా, వీణం శ్రీనివాస్, మెట్ల సుబ్రహ్మణ్యం, కోసనం భార్గవ్, సమతం గంగాధర్ రావు, జన్ను నందిరాజు, బాబులు,యక్కల బసవ, రిబ్బ పవన్, జన్ను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## అమరావతికి భారీగా తరలి వెళ్లిన 11వ వార్డు ప్రజలు

**నందిగామ, మే 2, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 11వ వార్డు నుండి అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి పట్టణ ఉపాధ్యక్షులు, 11వ వార్డు ఇన్చార్జి కొప్పాకుల (ఏ వన్)శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీగా ప్రజలు తరలి వెళ్లారు. శ్రీనివాసరావు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎఫ్ ప్రెసిడెంట్ లక్ష్మీపురం లక్ష్మి, ఉమ్మినేని మాధవి, యరగొర్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు భారీగా తరలిన ప్రజలు




**నందిగామ, మే 2, మేజర్ న్యూస్:** మండల నుండి భారీగా ప్రధానమంత్రి నరేంద్ర సభకు భారీగా తరలిన ప్రజలు జగ్గయ్యపేట శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో నందిగామ మండలంలోని గ్రామాల నుండి ప్రజల తరలి వెళ్లారు. అమరావతి ప్రజా రాజధాని పునఃప్రారంభోత్సవం సభకు జిల్లా దిశకమిటీ సభ్యురాలు మన్నే కళావతి, నందిగామ మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి పర్యవేక్షణలో నుండి పెద్ద సంఖ్యలో బస్సులో ప్రధానమంత్రి మోడీ సభకు వెళ్లారు. సభకు వెళ్లే బస్సుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అల్పాహారం వాటర్ బాటిల్స్, భోజనాలు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## గోపుసత్యనారాయణ ఆధ్వర్యంలో అమరావతికి తరలి వెళ్ళిన కూటమి నాయకులు, కార్యకర్తలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక సుల్తాన్ నగరం నుండి తెలుగు రైతు అధ్యక్షులు గోపుసత్యనారాయణ, ఆధ్వర్యంలో కూటమి నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా, ఉత్సాహంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు అమరావతి తరలి వెళ్లారు. మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కుంచె దుర్గాప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి కాగిత వెంకటేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి, తలారి సోమశేఖర్, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాల రావు అధ్యక్షతన అమరావతి పునఃనిర్మాణ శంకుస్థాపనకి వెళ్లే బస్సులకు జెండా ఊపి ' గోపు ' ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా 18 ప్రాజెక్టులకు అమరావతిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారని గోపు అన్నారు. నరేంద్ర మోడీ అమరావతి పునః నిర్మాణానికి రూ.60 వేల కోట్లను అమరావతి రాజధాని అభివృద్ధికి కేటాయించారని అన్నారు. స్వర్ణాంధ్ర వికసిత భారత్ సంకల్పానికి అమరావతి పునాది వంటిదన్నారు. ఒక గొప్ప స్వప్నం సాకారం అవుతొందన్నారు. దాదాపు 60 వేల కోట్ల రూపాయల పనులకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు. పామర్తి లక్ష్మణ, వీరంకి ముని,కాగిత శ్రీరామ్, కోక్కు ఆంజనేయులు, నాంచారయ్య, లంకె హరికృష్ణ, చండిక పాండురంగరావు, రాజులపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో ఐబీఎం భాగస్వామ్యం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రాష్ట్ర రాజధాని నగరం అమరావతిలో నిర్మించబడుతోన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌లో భాగంగా భారతదేశ క్వాంటం కంప్యూటింగ్ పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ టెక్ పార్క్ భారతదేశంలో అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ అయిన 156-క్యు బిట్ హెరాన్ క్వాంటం ప్రాసెసర్‌తో ఐబిఎం క్వాంటం సిస్టమ్ టూ ఇన్‌స్టాలేషన్ ద్వారా నడుపబడుతుంది. భారత పరిశ్రమ, విద్యారంగం దేశంలోని అత్యంత సవాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించ డంలో సహాయపడే అల్గారిథమ్‌లు, అప్లికేషన్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వ డానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఐబిఎంతో భాగస్వామ్యం కుదు ర్చుకుంది. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశ క్వాంటం పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని వేగవంతం చేయాలని ఏపీ ప్రభుత్వం, ఐబిఎం, టిసిఎస్ భావిస్తున్నాయి.

# శభాష్ టీమ్ ఎన్‌టీఆర్..









**సమిష్టి కృషితో అమరావతి పునఃప్రారంభం విజయవంతం**

**మంచి ఫలితాలిచ్చిన మైక్రో లెవెల్ ప్లానింగ్**

**ప్రతి చిన్న అంశంపైనా ప్రత్యేక దృష్టిపెట్టడంతో మంచి ఫలితాలు**

**వేసవి నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లపై ప్రజల నుంచి ప్రశంస**

**మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులకు అభినందనలు**

**కీలక సేవలందించిన కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ)**

**సీసీ టీవీ దృశ్యాల ద్వారా నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 2, మేజర్ న్యూస్ : రాష్ట్ర చరిత్రలో కీలక ఘట్టమైన నవ్య రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టీమ్ ఎన్‌టీఆర్ చేసిన కృషి ప్రశంసనీయమని, కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చిన వారు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది పడకుండా విజయవాడలో ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసిన ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, తాగునీరు వంటి వాటిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వేసవి నేపథ్యంలో ప్రత్యేకంగా తాగునీటి పాయింట్లు, మజ్జిగ పాయింట్లు ఏర్పాటుచేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయ సాధనకు, ఎక్కడైనా ఏ విషయంలోనైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే సరిదిద్దేందుకు కలెక్టరేట్‌లో



ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని (సీసీసీ) ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, ట్రాఫిక్, పురపాలక తదితర శాఖల అధికారులు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఉండి నిత్యం క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని సమన్వయం చేశారు. కలెక్టర్ లక్ష్మీశ సైతం కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి నిరంతరం పరిస్థితిని సమీక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటనలు చేశారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మాట్లాడుతూఎంఐపీ, వీవీఐపీ, వీఐపీ తదితరులకు విజయవాడలో వసతి కల్పించడం, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం, విజయవాడకు వచ్చిన బస్సులు ఏయే మార్గాల్లో వెళ్లాల్లో సరైన విధంగా దిశానిర్దేశం చేయడం, విశాఖపట్నం, మన్యం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజనం, తాగునీరు అందించడం వంటివి చేశామన్నారు. ప్రతి బస్సు పార్కింగ్ ఎక్కడ చేయాలనేది కూడా స్పష్టంగా సూచనలు జారీచేశామన్నారు. వెస్టర్న్ బైపాస్, సర్వీసు రోడ్లను కూడా ఉపయోగించుకున్నట్లు తెలిపారు. ఎక్కడా భోజనం, తాగునీటికి కొరత అనే మాట లేకుండా చూశామన్నారు. కార్యక్రమం అనంతరం దూరప్రాంతాలకు తిరిగివెళ్తున్న వారికి రాత్రి భోజనం కూడా అందించినట్లు తెలిపారు. మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులు, ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు కార్యక్రమంలో కీలక భాగస్వాములై సేవలందించారని.. వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి అధికారులు, మంత్రివర్యుల బృందం సహకారంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రణాళిక ప్రకారం పనిచేసి విజయవంతం చేసినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.













## 59 వేల కోట్ల రూపాయలతో అమరావతి అభివృద్ధి పనులు : కేదార్నాథ్ శర్మ



**నందిగామ, మే 2, మేజర్ న్యూస్ :** రకరకాల అభివృద్ధి పనులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి భారత జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ తెలిపారు. శుక్రవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ. 59 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజలకు పనులు చేసుకునేటువంటి కార్మికులకు చేయూతనిచ్చి ఆర్థికంగా బలపడే విధంగా కాంట్రాక్టలకు కార్మికులకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందని తెలిపారు. వేలకోట్ల రూపాయలు రైల్వే ప్రాజెక్టులు ఆంధ్ర రాష్ట్రాన్ని ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి ఆంధ్ర రాష్ట్రానికి ఇతర రాష్ట్రాలతో సంబంధాలు మెరుగుపరిచి ప్రజా జీవన విధానం మెరుగుపడుతుంది. ఆర్థికంగా పరిపుష్టి ఏర్పడి సామాన్య కుటుంబాలు విద్యాపరంగా ఆర్థిక పరంగా ఉద్యోగ పరంగా ఎదిగి జీడీపీలో తమ వంతు పాత్ర పోషిస్తాయని కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ డబల్ ఇంజన్ సర్కార్ ప్రజా సంక్షేమ లక్ష్యంగా ముందుకెళుతుందని ఈ అభివృద్ధి పథంలో ఐఏఎస్లు ఉద్యోగస్తులు ప్రజలు అందరూ భాగస్వామ్యం కావల్సిన అవసరం ఎంతైనా ఉందని కేదార్నాథ్ తెలిపారు

## ఆప్త వ్యవస్థాపకులు సమ్మెట సేవలు ఆదర్శనీయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆప్త వ్యవస్థాపక అధ్యక్షుడు సమ్మెట ప్రసాద్ సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం అవనిగడ్డ విచ్చేసిన సందర్భంగా నవజీవన్ విద్యాసంస్థలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ విద్యాసంస్థల అధినేతలతో కలిసి ప్రముఖ సమాజ సేవకులు, న్యాయవాది, విద్యావేత్త కొండవీటి ఈశ్వర రావు, అవనిగడ్డ టౌన్ జనసేన అధ్యక్షులు రాజనాల వీరబాబు లు సమ్మెట ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. సమాజ వికాసం విద్యతోనే సాధ్యమని, అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ స్థాపించి ఎందరో విద్యార్థుల భవితవ్యానికి బంగారు బాటలు వేశారని ఈ సమావేశంలో పలువురు వక్తలు కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ నాయకులు బడే ప్రభాకర్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నేతలు వి. శివ నాగరాజు, సునీల్ పట్నాయక్, కోసూరి ధర్మ ప్రసాద్, నాదెళ్ళ ప్రసాద్, ఆర్ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు పుస్తకాలకు ప్రాణం పోసిన గుత్తికొండ...







### తెలుగు తల్లి ముద్దు బిడ్డ గుత్తికొండ...

### తుదిశ్వాస వరకూ తెలుగు భాషాభివృద్ధికే కృషి చేస్తున్న సాహితీ వేత్త

### రాష్ట్ర స్థాయి హంస అవార్డును అందుకున్న ప్రపంచ తెలుగు రచయితల సంఘాధ్యక్షుడు గుత్తికొండ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వాటి కోసం నేటి యువత పరుగులు తీస్తున్నారు. ఒకప్పుడు ప్రపంచాన్నే ఏకఛత్రాధిపత్యంగా ఏలిక పుస్తకాలు నేడు కంటికి కనబడకుండా కనుమరుగవుతున్నాయి. రాబోయే కాలంలో ఎంతోమంది రచయితల శ్రమ ఫలితాలు పుస్తకాలను చూడాలంటే మ్యూజియంలోనే చూడవలసిన రోజులు దాపురించాయి. కాని ఆ పుస్తకాలను రాత్రింబవళ్లు శ్రమకోర్చి రచించిన రచయితలను ఈనాడు ఎవరూ పట్టించుకోవటం లేదు. అంతేగాక ఆ రచయితలు రాసిన పుస్తకాలను ముద్రించేందుకు తమ ఆ ఆస్తులన్నింటినీ హారత కర్పూరంలా కరిగించిన మహానీయులు ఎందరో ఉన్నారు. అందులో ఒకరే ప్రపంచ తెలుగు రచయితల సంఘాధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అనటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. ఆయన్ను తెలుగు భాషా ప్రియుల్లో ఎరుగని వారంటూ ఉండరు. ప్రచురణకు నోచుకోని ఎంతోమంది తెలుగు రచయితల రచనలకు ప్రాణం పోసి ఆయన తన సొంత ప్రెస్‌లో 75పుస్తకాలను ఉచితంగా ప్రచురించి రికార్డు సృష్టించారు. ఏళ్ల తరబడిన ఈ ప్రక్రియలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని ప్రెస్‌ను కూడా మూసివేయవలసి వచ్చింది. ధ్వానా శాస్త్రి, మందరపు హైమావతి, పెళ్ళకూరు జయప్రద ఇలా 60మందికి పైగా సుప్రసిద్ధ రచయితల తొలినాళ్లలో వారి మొదటి పుస్తకాన్ని ప్రచురించి ప్రోత్సహించిన ఘనత ఆయనకే దక్కుతుంది. తన తుదిశ్వాస వరకూ తెలుగు భాషాభివృద్ధికే కృషి చేస్తున్న ఆయనకు ఉగాదికి రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక కళారత్న(హంస) అవార్డును సీఎం చంద్రబాబు నుంచి అందుకున్న గుత్తికొండ తెలుగు తల్లి ముద్దు బిడ్డగా వెలుగొందుతున్నారు. రచయితగా అరవై ఏళ్ల సాహితీ ప్రస్థానంలో అనితరసాధ్యమైన విజయాలెన్నో సాధించిన తెలుగు ఉద్యమ నేత ఆయన. చీరాలలో గుత్తికొండ రామనాథం, ఇందిరాదేవి దంపతులకు పుట్టిన గారాల పట్టి సుబ్బారావు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. 16వ ఏట తెలుగు ఉపాధ్యాయుడు బృందావనం రంగాచార్యులు చెప్పిన రామాయణంలో గుహుడు ఖండ కావ్యం ఆయన్ను రచయితగా పురిగొల్పింది. 1979- 84 మధ్య కాలంలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికల్లో పోటీ చేసి ఆయన గెలుపొందారు. ఆనాటి అకాడమీ అధ్యక్షుడు దేవులపల్లి రామానుజరావు సాహిత్య అకాడెమీ పని తీరు మెరుగు పరిచేందుకు సుబ్బారావు నేతృత్వంలో ఏకసభ్య కమిటీ నియమించి ఆయన సూచనలు ఆమోదించి అమలు చేశారు. 1974లో శివారెడ్డితో కలిసి 'వేకువ' పత్రిక స్థాపించి దానికి సంపాదకుడిగా వ్యవహరించారు. మచిలీపట్నం స్పందన సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా కృష్ణాజిల్లా రచయితల 4వ, 5వ మహా సభలు, ఆంధ్రప్రదేశ్ రచయిత్రుల మహా సభలు ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. స్పందన సాహితీ సమాఖ్య పక్షాన స్పందన వాణి మాసపత్రిక నడిపారు. 1983లో కృష్ణాజిల్లా రచయితల సంఘం వ్యవస్థాపించి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రతి రెండేళ్ళకూ ఒకసారి ఎనిమిది పర్యాయాలు కృష్ణాజిల్లా రచయితల మహాసభలు నిర్వహించారు. 2024లో సంస్థకు అధ్యక్ష బాధ్యతలు తీసుకుని భాషోద్యమాన్ని వేగవంతం చేశారు. ఆరు పర్యాయాలు ప్రపంచ తెలుగు రచయితల మహా సభలకు అధ్యక్షుడిగా ఉన్నారాయన. జాతీయ తెలుగు రచయితల మహాసభలు, పదికి పైగా జాతీయ సదస్సులు నిర్వహించారు. వీటిలో తెలుగు ప్రాచీనతపై తొలి సదస్సు, తెలుగులో న్యాయ పాలనా సదస్సు, సింధు కష్ణాలోయల అధ్యయన సదస్సు, మచిలీపట్నం డచ్చి కోటలో కష్ణాజిల్లా చారిత్రక వైభవ సదస్సు ఉన్నాయి.





మచిలీపట్నం నుండి నెల్లూరు దాకా ప్రజల గుండె తలుపులు తడుతూ రచయితల పాదయాత్ర నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయం వ్యవస్థాపన కోసం, అందులో తెలుగు శాఖ కోసం పోరాడి సాధించారు. ఎనిమిది మంది తెలుగు యమ్ఏ చదివే పేద విద్యార్థులకు రెండేళ్ల ఫీజులు చెల్లించి ప్రోత్సహించారు. 2016లో చెన్నైలో డాక్టరేట్‌ను అమెరికన్ సంస్థ వారు ఆయనకు అందించారు. 2019, 2022లో ప్రపంచ తెలుగు రచయితల మహా సభలు నిర్వహించి భాషాభిమానుల గొంతు వినిపించారు. ఏటా తన పేరున సాహితీ సంస్థల నిర్వాహకులకు పురస్కారాలు అందించి గౌరవిస్తున్నారు. తెలుగు భాషోద్యమానికి వెన్నుదన్నుగా నిలబడి నిరంతరం సాహితీ సేవలో కొనసాగుతున్నారాయన. అంతేగాక గుత్తికొండ సుబ్బారావు, రామరత్నం దంపతుల సేవా సదన్ పేరిట మచిలీపట్నంలో 20మంది వృద్ధులతో అన్నపూర్ణా వృద్ధాశ్రమాన్ని వ్యవస్థాపకురాలు కరెడ్ల సుశీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. 2001లో ఈ ఆశ్రమాన్ని గుత్తికొండ దంపతులు ప్రారంభించారు. 2016లో ఆ ఆశ్రమానికి భవనాన్ని కూడా నిర్మించారు.

### పరిపాలనా భాషగా తెలుగు రావాలి...

**గుత్తికొండ సుబ్బారావు, ప్రపంచ తెలుగు రచయితల సంఘాధ్యక్షుడు**

తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు రావాలి. జీవోలు కూడా సామాన్యులతో సహా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగులో ఉండాలి. ఇంగ్లీషులో వచ్చే ప్రతి జీవోను తెలుగులో వచ్చేలా ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ప్రపంచ తెలుగు మహా సభల తీర్మానాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఆ జీవోను విడుదల చేసింది. ప్రపంచ తెలుగు మహా సభలకు నాతో పాటు జి.వి.పూర్ణచంద్, మండలి బుద్ధప్రసాద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నాలుగు స్తంభాలు అని డాక్టర్ సి.నారాయణరెడ్డి ఎన్నడో అభివర్ణించారు. పుస్తకాలు బయటకు వచ్చి పాఠకులకు చేరాలన్న సదుద్దేశ్యంతోనే ఎంతోమంది ప్రముఖ రచయితల తొలి పుస్తకాలను నా ప్రెస్‌లో ముద్రించటం జరిగింది.





# ప్రధానికి ఘన స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు







**మచిలీపట్నం/గన్నవరం, మేజర్ న్యూస్ :** నేడు అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత ప్రధానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కామినేని శ్రీనివాస రావు, ఉత్తర విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు.







## నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునః ప్రారంభించేందుకు అమరావతికి విచ్చేసిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలుసుకున్న రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

## నరేంద్రమోడీకి స్వాగతం పలుకుతూన్న ఎంపీ బాలశౌరి

అమరావతి పునః ప్రారంభ పనుల నిమిత్తం విచ్చేసిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి విజయ వాడ ఎయిర్ పోర్ట్‌లో స్వాగతం పలికిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, విజయవాడ ఎయిర్ పోర్ట్ చైర్మన్ వల్లభనేని బాలశౌరి



## డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే

# అమరావతికి మళ్లీ జీవం

**పీఎం మోడీకి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**గన్నవరం విమానాశ్రయంలో పీఎం మోడీకి వీడ్కోలు పలికిన ఎంపి కేశినేని**

**బహిరంగ సభను విజయవంతం చేసినందుకు ప్రజలకు కృతజ్ఞతలు**



గన్నవరం, మేజర్ న్యూస్ : అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ స్వాగతం పలి కారు. అలాగే కార్యక్రమం అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీ బయలుదేరిన ప్రధాన మంత్రి మోదీకి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోపాటుగా సహచర ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ ఘనంగా వీడ్కోలు పలికారు.

అమరావతిలో మౌలిక వసతుల కల్పనతో పాటు రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుందని స్పష్టం చేసిన ప్రధానమంత్రి మోదీకి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్య వాదాలు తెలిపారు. అలాగే డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే అమరావతికి మళ్లీ జీవం వచ్చిందంటూ, ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ చేసినందుకు రాష్ట్ర ప్రజలకు ఎంపి కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రద్ధాంజలి



జననం 12-07-1957

మరణం 23-04-2025

కీ॥శే॥ గోళ్ళ నాగేశ్వరరావు గారు

నీవు మా నుండి భౌతికంగా దూరమైనా నీ జ్ఞాపకాలు మమ్ము వీడలేదు... మిమ్ములను మేము మరువలేము. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...

కడవకొల్లు నరసింహారావు

(దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్), అవనిగడ్డ, కృష్ణాజిల్లా.

## ప్రధాని మోడీకి సాదర స్వాగతం పలికిన యార్లగడ్డ



**గన్నవరం, మే 2, మేజర్ న్యూస్ :** ప్రపంచ దేశాధినేతల మన్ననలు పొందిన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి గన్నవరం విమానాశ్రయంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు దేశ రాజధాని న్యూఢిల్లీ నుంచి రాష్ట్ర రాజధాని అమరావతికి వచ్చేందుకు శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సాదర స్వాగతం పలికారు. ప్రధానికి స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ సందర్భంగా యార్లగడ్డ కొద్దిసేపు ముచ్చటించి గన్నవరం నియోజకవర్గ సమస్యలను ఆయనకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని యార్లగడ్డకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాని ఇక్కడ నుంచి ప్రత్యేక హోదాలో అమరావతి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం తిరిగి ప్రయాణంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రధాని మోడీ వాయుసేన ప్రత్యేక విమానంలో న్యూ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మహా నగర నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు వెలగపూడి విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి సభా ప్రాంగణం వద్ద అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని మోడీకి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా నాగాయలంక మండలం గుల్లలమోదలో క్షిపణి పరీక్ష కేంద్రానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తున్న శుభ సందర్భంగా ఆయనకు, సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.



18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999